REGD. NO. H 18

విడిప్రతి 0–30 పై.

30–8–68 శుక్రవారం

PLAY WITH
Hans Raj Mahajan & Sons
famous 'Chakravarthi'
Tennis and Badminton
frames,
MURTHY AGENCIES,
(Near Pogathota
Police Station)
NELLORE.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 35

31–8–68 శనివారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో
THE VISCOUNT
Technicolour - Techniscope
ప్రచండ గూఢచారి
టెక్నికలర్ – టెక్నిస్కోప్.

## జిల్లా కాంగ్రెస్ సంఘాల పంపకము– మంత్రివర్గ విస్తరణ వ్యవహారము– అసంతృప్తి వర్గంవారి ఆగ్రహము

ప్రదేశ కాంగ్రెసును పునరుజ్జీవింప చేయాలన్న తలంపు కాంగ్రెసు నాయకులకు ఎంత ప్రగాఢంగా వుందో, కాంగ్రెసు వ్యవస్థకు సంబంధించిన ఎన్నికల విషయములో వారి ఆతురత అంత ప్రగాఢంగా వుంటూవచ్చింది. ఈ పరిస్థితిలో ప్రదేశ కాంగ్రెసు ఎన్నికల అధికారి, జిల్లా తాలూకా గ్రామ సంఘాల ఎన్నికలకు తేదీలు ప్రకటించడం ఆశ్చర్యంగాను, వింతగాను తోచింది. ప్రజాసంగతి ఎలా వున్నా రాష్ట్రంలో కాంగ్రెసువాదులు ఎవ్వరో ఈ ఎన్నికల విషయం విస్మరించారు.

తీరా ఈ ఎన్నికలను వాయిదావేస్తూ మరో కార్యక్రమం రూపొందించి ప్రకటిస్తామని, నారపరెడ్డిగారు క్రితంవారం మరో ప్రకటనచేశారు. ఇది సమంజసమనిపించింది. ఐతే దీనివెనుకొక తతంగం లేకపోలేదు.

ప్రదేశకాంగ్రెస్‌లో రాష్ట్రకార్యవర్గంతో సహా, జిల్లా సంఘాలవరకు, అయోధ్య

**మా హైదరాబాదు విలేఖరి**

సయోధ్య వర్గాల్లో 1:3 ప్రాతిపదికపై పదవులు సభ్యత్వాలు పంపిణీ కావలసి వుంది. అందుకే కాకానిగారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికఅయారు. ఆ పిమ్మట కొన్నిమాసాల తరువాత ముఖ్యమంత్రి నియమించిన కార్యవర్గంలో కూడా ఈవిధంగానే ప్రాతినిధ్యం ఇచ్చారు. జిల్లా సంఘాల విషయంలో ఒప్పందం జరగకుండానే, ఎన్నికలకు కార్యక్రమం ప్రకటించడం జరిగింది.

అసలే మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభ్యంకాక నిరాశా నిస్పృహాల్లో వున్న అసంతృప్తివాదులకు అధికారపక్షం అవలంబించిన ఈ వైఖరి క్రోధాగ్ని కలిగించింది. అసలు కార్యవర్గంలోనుంచికూడా వైదొలగాలన్న భావం వారిలో కొందరు వ్యక్తం చేశారు. నీలం సంజీవరెడ్డిగారు క్రితం వారం ఇక్కడికివచ్చి ఒకటి రెండు రోజులు గడపడంకూడా అసంతృప్తి వర్గపు ఈ ఆగ్రహావేశాలకు కారణభూతమని కూడా చెబుతున్నారు.

—కొరవ 12 వ పేజీలో

## రష్యా దండయాత్ర రోజున ప్రాగ్‌లో చిక్కుపడి వచ్చిన వెంకటగిరి కుమారరాజా




నిజంగా వెంకటగిరి కుమారరాజా అదృష్టవంతులనే చెప్పాలి. చెకొస్లవేకియాపై రష్యా దండయాత్ర చేసినరోజున మన వెంకటగిరి కుమారరాజా, ఎమ్మెల్సీ శ్రీ వెంకటకృష్ణ యాచేంద్ర చెకొస్లవేకియా ముఖ్యపట్టణమైన ప్రాగ్ (ప్రాహా) లో వుండినారు–ఒక చరిత్రాత్మకమైన సంఘటనకు అత్యంత సమీపంలోనుండి నేరుగా చూడగలిగే అపూర్వావకాశం వారికి లభించింది. అంత విశేష వార్తా ప్రాధాన్యం వున్న సన్నివేశాన్నిగూర్చి 'రిపోర్టు'చేయాల్సిన మహా మహా విలేఖర్లు అనేవాళ్ళు దేవుళ్ళాడినా దొరికే అవకాశం కాదిది.

అందుకనే, పత్రికా ప్రపంచంలో ఒక మాట అంటుంటారు–A good reporter's duty, ambition and pleasure is to be on the spot when the news happens. The job of journalists is to go where the news and news-makers are and the correspondents are sent out to catch the news and views.

అది యుద్ధంకాని క్షామంకాని, వరదకాని, ఉద్యమవిధికాని ప్రత్యక్షంగా సొంతకళ్ళతోచూచి వ్రాయాలనే తాపత్రయం కనపడుతుంటుంది విలేఖర్లు అనే వారిలో.

—కొరవ 12 వ పేజీలో

వికలమనసులను రంజింపజేయు మాంసాహార భోజనశాల




హొటల్
స్వప్న
ఎయిర్ కండిషన్డు
నెల్లూరు

ప్రారంభోత్సవ సందర్భమున విచ్చేసిన ఛేర్మెన్ శ్రీ ఆనం వెంకటరెడ్డిగారికి, ప్రముఖులు, మిత్రులు, అభిమానులు, పత్రికా విలేఖరులు అందరకు మా కృతజ్ఞతావందనములనర్పించుచున్నాము. మేనేజిమెంటు — హొటల్ స్వప్న.

